PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :196 | పేజీలు : 8 | వెల రూ.5 | శుక్రవారం 07.08.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్

Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh




# ఎఫ్1 వీసాలకు.. స్క్రీనింగ్!

## ట్రంప్ దెబ్బకు భారత విద్యార్థుల బేజారు



- గత విద్యా సంవత్సరంలో ఏకంగా 62 శాతం తగ్గిన వీసాలు
- భారత విద్యార్థులకు ఇచ్చే అమెరికా ఎఫ్-1 వీసాల్లో భారీ క్షీణత
- ట్రంప్ ప్రభుత్వం తెచ్చిన కఠిన నిబంధనలు, స్క్రీనింగ్ విధానాలే కారణం
- చైనా విద్యార్థుల వీసాలు తగ్గినా, భారత్‌పై ప్రభావం అధికం
- 2025-26 విద్యా సంవత్సరంలో కొత్త అడ్మిషన్లపై ప్రభావం చూపే అవకాశం
- ఈసారి 30 శాతం మందికి మాత్రమే వీసాలు వస్తాయని అంచనా

అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. 2025 సంవత్సరానికిగాను కీలకమైన అడ్మిషన్ల సీజన్‌లో భారత విద్యార్థులకు జారీ చేసిన ఎఫ్-1 వీసాల సంఖ్యలో ఏకంగా 62 శాతం క్షీణత నమోదైంది. అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ డేటాను విశ్లేషించిన సెంటర్ ఫర్ ఇమ్మిగ్రేషన్ స్టడీస్ ఈ గణాంకాలను వెల్లడించింది. వివరాల్లోకి వెళితే.. 2025లో మే నుంచి ఆగస్టు మధ్య కాలంలో కేవలం 22,149 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారత విద్యార్థులకు మంజూరయ్యాయి. గతేడాది ఇదే సమయంలో ఈ సంఖ్య 58,694గా ఉండటం గమనార్హం. సాధారణంగా ప్రతి ఏటా మే-ఆగస్టు మధ్య కాలమే అడ్మిషన్లకు అత్యంత కీలకమైనది. 2024లో మొత్తం వీసాలలో 77 శాతం ఈ నాలుగు నెలల్లోనే జారీ అయ్యాయి. ఈసారి ఇంత భారీగా వీసాలు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. ఇదే సమయంలో చైనా విద్యార్థులకు జారీ అయిన వీసాలు కూడా 34 శాతం తగ్గి 40,034కు చేరాయి. తగ్గుదల రెండు దేశాల్లో ఉన్నప్పటికీ శాతం పరంగా భారత్‌పై ప్రభావం అధికంగా ఉంది.

ప్రభాత సూర్యుడు

### కొత్త నిబంధనలు అమల్లోకి..

ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కఠినమైన వలస విధానాలే ఈ తగ్గుదలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. 2025 మే నెలలో కొత్త స్టూడెంట్ వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌లను తాత్కాలికంగా నిలిపివేయడం, ఆ తర్వాత విస్తృతమైన స్క్రీనింగ్ విధానాలను అమలు చేయడం వంటివి ప్రభావం చూపాయి. దీనికి తోడు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కొత్త నిబంధనలను ఖరారు చేసింది. దీని ప్రకారం గతంలో ఉన్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానాన్ని రద్దు చేసి, విద్యార్థులు దేశంలో ఉండేందుకు నిర్దిష్ట కాలపరిమితిని (సాధారణంగా నాలుగేళ్లు) విధించారు. అవసరమైతే దానిని పొడిగించుకోవాల్సి ఉంటుంది.




### వీసాల జారీలో ఆకస్మిక తగ్గుదల..

ప్రస్తుతం అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థుల్లో 3,63,019 మందితో భారత్ మొదటి స్థానంలో ఉండగా.. చైనా (2,65,919) రెండో స్థానంలో ఉంది. ఈ రెండు దేశాల విద్యార్థులే మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల్లో 53 శాతం ఉన్నారు. అయితే, వీసాల జారీలో ఈ ఆకస్మిక తగ్గుదల 202526 విద్యా సంవత్సరంలో కొత్తగా చేరే భారతీయ విద్యార్థుల సంఖ్యపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ సారి విద్యార్థులకు జారీ చేసే వీసాలు 30 శాతం కూడా మించకపోవచ్చని అంచనాల వేస్తున్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఆ పాఠశాలకు నూతన సొబగులు



ఖమ్మం జిల్లా, ఆగస్టు 6 ప్రభాత సూర్యుడు ఖమ్మం జిల్లాలోని గోపాలపురం పాఠశాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండగా నిలబడ్డారు. ఆ పాఠశాల గదుల నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఖమ్మం కలెక్టర్ దివాకర్ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయిని ఇందిరతో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ మాట్లాడారు. శిథిల భవనాల స్థానంలో కొత్త తరగతి గదులు నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయినిని అధికారులు అభినందించారు. సీఎం ఆదేశాలతో వెంటనే నిధుల విడుదల చేశారు. ఈ నిధులతో గోపాలపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పథంలో కొనసాగనుంది.

# అణగారిన వర్గాల కోసం చివరి వరకూ పోరాటం చేస్తా: కవిత



హైదరాబాద్,ప్రభాత సూర్యుడుసామాజిక న్యాయ తెలంగాణను తీర్చిదిద్దాడానికి ముందున్నామని టీఆర్ఎస్(తెలంగాణ రక్షణ సేన) అధ్యక్షురాలు కవిత తెలిపారు. గురువారం సరూర్‌నగర్‌లో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో మాట్లాడుతూ.. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి వరకు సామాజిక న్యాయం కోసం పాటుపడలేదని విమర్శించారు. ఈ సభ తెలంగాణలో కొత్త చరిత్రకు నాంది పలుకుతుందని, అనేక మంది జీవితాల్లో మార్పు తీసుకురానుందని వెల్లడించారు. సామాజిక న్యాయం అనగానే అందరూ భయపడుతున్నారని.. అయితే ఇది ధర్మపోరాటమని కవిత అన్నారు. రాష్ట్రంలో బీసీలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరస్పరం ప్రేమ లేఖలు రాసుకుంటారని.. బీసీ బిల్లుకు ఆమోదం తీసుకురావడంలో ఈ దోస్తీ ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సమావేశాలలోపు బీసీ బిల్లుకు ఆమోదం రాకపోతే సంక్రాంతి తర్వాత ఢిల్లీకి వెళ్లి ఉద్యమం చేపడతామని కవిత హెచ్చరించారు.




# కేంద్ర క్యాబినేట్ సమావేశం.. గోబర్ధన్ పథకానికి ఆమోదం

ఢిల్లీ ప్రభాత సూర్యుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు, పథకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. భారతదేశ స్వచ్ఛ ఇంధన ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలిచే 'గోబర్ధన్' (నేషనల్ సర్క్యులర్ బయోఎనర్జీ స్కీమ్) పథకానికి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.23,731 కోట్ల అంచనా వ్యయంతో రూపకల్పన చేసిన ఈ పథకం, 2026-27 ఆర్థిక సంవత్సరం నుండి 2035-36 ఆర్థిక సంవత్సరం వరకు పదేళ్ల పాటు అమలు కానుంది. దేశంలో సమృద్ధిగా లభించే వ్యవసాయ వ్యర్థాలు, పశువుల పేడ, ప్రెస్ ముడ్, పురపాలక సేంద్రీయ వ్యర్థాలను పరిశుభ్రమైన ఇంధనంగా, సేంద్రీయ ఎరువులుగా మార్చడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. భారత భవిష్యత్ ఇంధన అవసరాల్లో కంప్రెస్డ్ బయో గ్యాస్‌ను ఒక ప్రధాన స్తంభంగా నిలబెట్టేందుకు, దేశీయ సీబీజీ ఉత్పత్తిని ఏకంగా పదింతలు పెంచి పటిష్ఠమైన సర్క్యులర్ బయో ఎకానమీని సృష్టించేందుకు ఈ నిర్ణయం దోహదపడనుంది. "భారత వ్యర్థాలే దేశాభివృద్ధికి ఇంధనం.. గ్రామాలే స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి కేంద్రాలు.. రైతులే ఇంధన భద్రతలో భాగస్వాములు" అనే స్పష్టమైన విజన్‌తో కేంద్ర ప్రభుత్వం దీనిని ముందుకు తీసుకెళ్తోంది.అలాగే.. అస్సాంలో జాతీయ రహదారి-15 (చీఎ-15) పరిధిలోని 135.871 కిలోమీటర్ల పొడవైన 4-లేన్ యాక్సెస్-కంట్రోల్డ్ గువాహాటి-తేజ్‌పూర్ కారిడార్ అభివృద్ధికి ఆమోదం తెలిపింది. ఎన్హెచ్-ఓ పథకం కింద బిల్ట్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ టోల్ మోడ్‌లో మొత్తం రూ. 8,970.20 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా తేజ్‌పూర్ బైపాస్‌లో 4.9 కిలోమీటర్ల మేర అత్యవసర ల్యాండింగ్ సౌకర్యాన్ని భారత వైమానిక దళంతో సమన్వయం చేసుకుని నిర్మిస్తారు.



# రెండవ దఫా ఐ.టి.ఐ. అడ్మిషన్లు కొరకు ఆహ్వానం

**ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు..**

భద్రాచలం ఆగస్టు 6 ప్రభాత సూర్యుడు.విద్యార్థులకు తెలియ చేయునది ఏమనగా ఆగస్టు 2026 సెషన్ కొరకు చీజు ప్యాటర్న్ క్రింద వివిధ ట్రేడ్ ల లో శిక్షణ పొందడానికి భద్రాచలం కృష్ణ సాగర్ లోని ప్రభుత్వ RITI మరియుాాుజ (Advanced Technology Centre) ల లో ఉన్న మానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్, సి.ఎన్.సి, మెషినింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ మరియు ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ కోర్స్ లలో ఉన్న సీట్ల కొరకు అడ్మిషన్లు ఆన్లైన్లో https://iti.telangana.gov.in వెబ్సైట్ లో నిజ ధృవపత్రాల ఆధారాలతో దరఖాస్తులు చేసుకోవాలని ఆర్ ఐ టి ఐ భద్రాచలం ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దపాలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. రెండవ దఫా అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ దాఖలకు ఈ నెల 6 నుండి 15వ తారీఖు వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని, అలాగే ఈనెల 20వ తారీఖున సీట్లు కేటాయించబడతాయని, సీటు పొందిన అభ్యర్థులు ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు ప్రభుత్వ ఆర్ ఐ టి ఐ భద్రాచలం కృష్ణసాగర్ నందు హాజరై తమ యొక్క సంబంధిత ట్రేడ్లలో చేరాలని అన్నారు. కావున ITI లో సీట్ పొందాలనుకునే వారు సంబంధిత ITI yE ITI రిజిస్ట్రేషన్ ఫామ్, ఒరిజినల్ certificates SSC Memo. Caste, 1 to 10 Bonafide Certificates, TC, ఫోటోగ్రాఫ్(2) ఒక సెట్ Xerox Copies & ఇతర సంబంధిత Certificates తో సంబంధిత ప్రభుత్వ/ ప్రైవేట్ ITI లో హాజరు కావాల్సి ఉంటుందని ఆయన అన్నారు.




# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు అందరికీ ఆదర్శం: సీపీ డా. ఎం. రమేష్

**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో జయంతి వేడుకలు.. చిత్రపటానికి ఘన నివాళులు**



సైబరాబాద్ కమిషనరేట్ ఆగస్టు 6ప్రభాత సూర్యుడుతెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన పోరాటం, ఆయన సిద్ధాంతాలు, ప్రజల పట్ల చూపిన అంకితభావం చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ఆగస్టు 06ప్రభాత సూర్యుడు తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని, ఆయన ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడు ఆయన చూపిన మార్గంలో నిజాయితీతో విధులు నిర్వర్తిస్తే అదే ఆయనకు అందించే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) మాలతి, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# గోపాలపురం ప్రాథమిక పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.30 లక్షలు మంజూరు...జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్


**విద్యార్థుల కోసం సొంత నిధులతో షెడ్ నిర్మించిన ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను అభినందించిన ముఖ్యమంత్రి.**
**ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్.**

ఖమ్మం, ఆగస్టు 6 ప్రభాత సూర్యుడుతిరుమలాయపాలెం మండలం గోపాల పురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై వచ్చిన వార్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.గురువారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోపాలపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాఠశాల భవనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద ఎంపిక చేసి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరా తన సొంత నిధులు రూ.40 వేల వ్యయంతో తాత్కాలిక షెడ్ నిర్మించి తరగతులు నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన బాధ్యత, అంకితభావాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవా దృక్పథం ఆదర్శప్రాయమని ప్రశంసించారు.గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.30 లక్షలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు.పాఠశాల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నందున నాణ్యతతో, వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ సబ్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించించిన మాజీ మంత్రి హరీష్ రావు

ప్రభాత సూర్యుడు సిద్దిపేటరాఘవాపూర్ రైతులు తమకు కరెంటు సరిగ్గా రావడం లేదని, విద్యుత్ సరిపోవడం లేదని చెప్పడంతో సబ్‌స్టేషన్‌కు వచ్చి పరిస్థితిని పరిశీలించడం జరిగింది.లాగ్‌బుక్ పరిశీలిస్తే.. నిన్న రైతులకు కేవలం 10 గంటల 30 నిమిషాలు మాత్రమే కరెంటు వచ్చింది.ఒకవైపు కాళేశ్వరంతో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ నింపక రైతులకు నీళ్లు అందడం లేదు. మరోవైపు చూస్తే కరెంటు కూడా సరిగ్గా ఇవ్వక పంటలకు నీళ్లు అందని పరిస్థితి నెలకొంది.రైతులకు 3 గంటల కరెంటు చాలు.. 24 గంటల కరెంటు ఎందుకు? అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి చెప్పారు. ఇవాళ ఆయన చెప్పిన మాటలను నిజం చేసి చూపిస్తున్నారు.రైతులకు 24 గంటల ఉచిత కరెంటుకు మంగళం పాడినారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులపై కక్ష పెట్టుకొని కరెంటును సరిగ్గా సరఫరా చేయడం లేదు.రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఆ కనెక్షన్లు విడుదల కావడం లేదు.దాదాపు సిద్దిపేట జిల్లాలో వెయ్యి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. రైతులు డబ్బులు చెల్లించి, కనెక్షన్ కోసం అవసరమైన మెటీరియల్ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది.ఆనాడు కేసీఆర్ గారి హయాంలో రూ.4,900 డీడీ కడితే ఉచిత విద్యుత్ కనెక్షన్ వచ్చేది. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.10 వేలకు పెంచారు అయినా కనెక్షన్లు ఇవ్వడం లేదు.



రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చాలా చిన్నచూపు చూస్తోంది తక్షణమే సమీక్ష నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వెంటనే విడుదల చేయాపల్లవి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం

# - నూతన విద్యార్థులకు విద్యా ఉపాధి అవకాశాలపై నిపుణుల మార్గదర్శనం

ప్రభాత సూర్యుడు -- అబ్దుల్లాపూర్ మెట్ కుంట్లూర్‌లోని లిపల్లవి ఇంజినీరింగ్ కాలేజ్ (అటానమస్)లిలో 2026--27 విద్యా సంవత్సరానికి నూతనంగా ప్రవేశం పొందిన బీటెక్ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనా గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బి. రాజు మాట్లాడుతూ, ఏఐసీటీఈ, జేఎన్‌టీయూహెచ్ మార్గదర్శకాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య, ఆధునిక ప్రయోగశాలలు, సాంకేతిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.పల్లవి విద్యాసంస్థల చైర్మన్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ, విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. జాతీయ విద్యా విధానం--2020 లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తున్నామని తెలిపారు.ముఖ్య అతిథి, సత్యం కంప్యూటర్ సర్వీసెస్ మాజీ తాత్కాలిక సీఈఓ ఏ.ఎస్. మూర్తి విద్యార్థులు స్పష్టమైన కెరీర్ లక్ష్యంతో ముందుకు సాగాలని, నిరంతర అభ్యాసం, ఆత్మవిశ్వాసం విజయానికి మూలమని చెప్పారు.అకడమిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ ఎస్.జి.ఎస్. మూర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మల్క నవీన్ కుమార్, క్రిటికల్‌రివర్ ఇంక్ సీనియర్ డైరెక్టర్ దేవవరం సోలమన్, క్యాపిటెక్ సొల్యూషన్స్ డైరెక్టర్ గణేష్ సోమిశెట్టి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జె.బి.వి. సుబ్రహ్మణ్యం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. ప్రశాంత్ కుమార్ విద్యార్థులకు పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై విలువైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ ప్రతినిధి బేరెల్లి కమలాకర్ రావు, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఆర్. ఉదయ్ కుమార్, ఏవో ఏ. శ్రీధర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మారుతి రాజు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, సీనియర్ విద్యార్థులు, నూతన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.లని డిమాండ్ చేస్తున్నాను





# అనారోగ్యంతో బాధపడుతున్న రామగోని ప్రమోద్ పరామర్శించిన

**ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



ములుగు ఆగస్టు 6ప్రభాత సూర్యుడుఏటూరునాగారానికి చెందిన రామగోని ప్రమోద్ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నేరుగా వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు.ప్రమోద్ ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న వైద్య సేవలను లక్ష్మణ్ బాబు అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్య సహాయం ఇతర అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నూతి కృష్ణమూర్తి, తుమ్మ మల్లారెడ్డి , కాకులమర్రి ప్రదీప్ రావు , కూనూరు అశోక్ గౌడ్, ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, మాజీ ఎంపీపీ ఎంతటి విజయ నాగరాజు, సప్పిడి రామ్ నరసయ్య, కోనేరు నాగేష్, తాటి కృష్ణ, కర్రె రవీందర్, దడుగల సమ్మయ్య, దన్నపునేని కిరణ్, ఈసం రామ్మూర్తి, మాదరి రామయ్య, దొడ్డ కృష్ణ, కుమ్మరి చంద్రబాబు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, కావిరి చిన్ని కృష్ణ, గండేపల్లి నర్సయ్య, ఈసం స్వరూప, సంఘం లక్ష్మి, బెడిక రమేష్, లక్ష్మయ్య, కొండగొర్ల తిరుపతి, మాదరి చంద్రమౌళి, కన్నెబోయిన రాజు యాదవ్, బట్టు గోపి, ఎస్.కె అజ్మత్ పాషా, తాళ్ల పెల్లి మోహన్,ఎస్.కె బాబా, వావిలాల ముత్తయ్య, కొండాయి చిన్ని, కాళ్ల రామకృష్ణ, గార ఆనందు, మందపల్లి చంద్రం ఏం పెల్లి రాజు, గండేపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి స్థానిక సమస్యల పై పాలకవర్గం దృష్టి పెట్టాలి.

**సీపీఎం వైరా డివిజన్ నేత కొండబోయిన ఉమావతి**



సింగరేణి ఆగస్టు 6 ప్రభాత సూర్యుడు కారేపల్లి పంచాయతీ సమస్యలపై పాలక వర్గం ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీఎం వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లి శాఖ సమావేశం సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ కారేపల్లిలో డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు, విద్యుత్, మంచినీరు, పారిశుధ్యం సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. పంచాయతీ క పాలకవర్గం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.సినిమా హాల్, పాత డీబీ సెంటర్, ఇమ్మడి బజార్ ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని తెలిపారు. తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకముందే జాగ్రత్తవహించాలన్నారు. స్థానికంగా విద్యుత్ లైన్‌మ్యాన్‌లేక పోవటంతో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కల్గుతుందన్నారు. కారేపల్లిలోని అన్ని వీధులకు సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, సైడ్ డ్రైనేజీలను నిర్మించాలని కోరారు. బస్టాండ్ సెంటర్‌లో నిర్మాణ పనులను పూర్తి చేసి నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ప్రజల నివాస గృహాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు, అపరిశుభ్రత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంచాయతీలోనెలకొన్నసమస్యలను సత్వర పరిష్కారంకు స్థానిక సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం శాఖ కార్యదర్శి అన్నారపు కృష్ణ, నాయకులు ముండ్ల ఏకాంబరం, ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, షేక్ బందేలు, రాయమల్లు, ముక్కా సీతారాములు, మహమ్మద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం: ఎర్ర యాకన్న

కూకట్పల్లి, ఆగస్టు 06ప్రభాత సూర్యుడుతెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా గురువారం కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని దీనబంధు కాలనీలో ఉన్న ఆయన విగ్రహానికి కూకట్పల్లి ప్రెస్ క్లబ్ (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షుడు ఎర్ర యాకన్న పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్ర యాకన్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.



# తాడ్వాయిలో వాహనాలపై విస్తృత తనిఖీలు -- ఎస్ఐ రాజేందర్



ములుగు ఆగస్టు 6 (ప్రభాత సూర్యుడు)రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని తాడ్వాయి పట్టణంలో ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్లు, ద్విచక్ర వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ తదితర పత్రాలను పరిశీలించారు. అనుమానాస్పద వాహనాల డిక్కీలు, లగేజీని కూడా తనిఖీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని పోలీసులు సూచించారు. ప్రజల భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జయశంకర్ జయంతి ఘనంగా నివాళులర్పించిన ప్రొఫెసర్స్ విద్యార్థులు..




దుమ్ముగూడెం ఆగస్టు 6 ప్రభాత సూర్యుడు. దుమ్ముగూడెం నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మేడం ప్రొఫెసర్



జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థిని విద్యార్థులకు జయశంకర్ గురించి వివరించారు. జయశంకర్ తెలంగాణకు చేసిన సేవలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడం సిహెచ్ కృష్ణవేణి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# శంకర్ పల్లి సాంఘిక సంక్షేమ కళాశాల నందు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహణ





హైదరాబాద్ ఆగష్టు 6 ప్రభాత సూర్యుడు శంకర్ పల్లి సాంఘిక సంక్షేమ కళాశాల నందు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుకని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి కృష్ణవేణి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు ఉపన్యాసాలను ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయులు తెలంగాణ ఉద్యమానికి ఆచార్య జయశంకర్ చేసిన కృషిని గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ ను ఆదర్శంగా తీసుకొని వారు ఆశించిన తెలంగాణ అభివృద్ధి పథంలో విద్యార్థులందరూ నడవాలని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది.

# తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ సార్..

## ఐటీడీఏ పీవో బి.రాహుల్..





భద్రాచలం ఆగస్టు 6 ప్రభాత సూర్యుడుతెలంగాణ రాష్ట్ర సాధనయేతన ఊపిరిగా లక్ష్యంగా, ధ్యేయంగా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపిత, ఏదైనా కార్యం సాధించాలంటే కృషి పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంతటి కష్టార్జితమైన కార్యం అయిన చాలా సులభంగా సాధించుకోవచ్చునని, తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ సార్ 92 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆయన జన్మించారని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధికి వెనుకబడి పోతున్నారని ఆవేదన చెంది, 1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు పాటుపడుతూ, ఇటు ప్రజలకు, యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ చేసిన కృషి ఫలితంగా తెలంగాణ ప్రజలు ఆయన పేరు మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా మరియు హన్మకొండలో ఒక పార్కును ఏర్పాటు చేసిందని అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్నా మనం ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పని చేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు సేవ చేసి వారికి చెందవలసిన స్వయం ఉపాధి పథకాల గురించి చెప్పి, మంచి మనసుతో పని చేస్తే ప్రజలు మిమ్మల్ని కొనియాడటమే కాక వాళ్లు కూడా చాలా సంతోషిస్తారని అన్నారు. పనిచేయాలని తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని, గత సంవత్సరం చేసిన పని కంటే ఈ సంవత్సరం ఎక్కువగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతాను అనే లక్ష్యం పెట్టుకొని, తమ విధులను నిర్వహించాలని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఏ సి ఎం ఓ రమేష్, ఏపీవో పవర్ వేణు, ఎల్ టి ఆర్ డి టి మనిధర్, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, జి సి డి ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధర్తీ ఆబా గ్రామ ఉన్నతి అభియాన్ పథకం కింద గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించడానికి పకడ్బందీగా సర్వే నిర్వహించండి.

### ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్.



భద్రాచలం ఆగస్టు 6 ప్రభాత సూర్యుడుదర్తి అబా గ్రామ ఉన్నతి అభియాన్ పథకం కింద మిషన్ భగీరథ ఇంజనీర్లు మరియు ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో పి వి టి జి మరియు డి ఏ జుగ పథకం కింద ఎంపికైన గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చేయడానికి గ్రామాలలో సర్వే చేసి సంబంధిత ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. గురువారం తన ఛాంబర్ లో కేంద్ర ప్రభుత్వము నుంచి వచ్చిన గైడ్లైన్స్ ప్రకారము ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఈ ఈ, డి ఈ లతో ధర్తీ ఆభ గ్రామ ఉన్నతి అభియాన్ పథకం కింద దమ్మపేట, అశ్వారావుపేట మండలాలలోని ఎనిమిది కొండ రెడ్ల గ్రామాలు మరియు డీఏజుగా కింద ఎంపికైన 130 గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఆయా గ్రామాలలో ప్రతి ఇంటింటికి తిరిగి మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉన్న కుటుంబాలకు మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలని, లేనిచోట మంచినీటి సౌకర్యం కల్పించడానికి అవసరమయ్యే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. ఆ మండలాలలోని ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ఐటిడిఏ ఇంజనీరింగ్ డీఈలు, ఏఈలు కమిటీలుగా ఏర్పడి చాలా పగడ్బందీగా సర్వే నిర్వహించాలని, అందుకు మిషన్ భగీరథ,ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారుల సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేష్, పి వి టి జి అధికారి గన్యా నాయక్, డీఈలు రవితేజ, సాయి కృష్ణ, శ్యామ్ గుప్తా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు ఆరోగ్యానికి తల్లిపాలే అమృతం

### తొలి టీకా ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బలమైన పునాది సూపర్వైజర్ డి చంద్రకళ



ములుగు ఆగస్టు 6 ప్రభాత సూర్యుడు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం వెంకటాపురం మండలంలోని వీరభద్రారం సెక్టర్ మొర్రవానిగూడెం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




ఈ సందర్భంగా సూపర్వైజర్ డి చంద్రకళ మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు. పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు తొలి రక్షణ కవచంలాంటివని, రోగనిరోధక శక్తిని పెంచి అనేక వ్యాధుల నుంచి కాపాడతాయని వివరించారు. తొలి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు అవసరం లేదని సూచించారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడటమే కాకుండా, తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని తెలిపారు. తల్లి--బిడ్డల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడంలో తల్లిపాల పాత్ర ఎంతో కీలకమని, పోషకాహార లోపం, అంటువ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో అవి ప్రధాన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనంతరం బాలింతలతో ముఖాముఖి నిర్వహించి, తల్లిపాలపై ఉన్న అపోహలను నివృత్తి చేశారు. తల్లులు అడిగిన సందేహాలకు , ఆరోగ్య సిబ్బంది సమగ్రంగా సమాధానాలు ఇచ్చి, శిశు సంరక్షణపై పలు సూచనలు అందించారు. కార్యక్రమం , ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తూ, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వినీత, ఉపసర్పంచ్ సున్నం నాగేంద్రబాబు,ఐసిడిఎస్ సూపర్వైజర్ డి చంద్రకళ , ఆశా కార్యకర్తలు, కోర్స రజిని, కోడిపే లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు, ముర్రం దీప, యసం వరలక్ష్మి, దేవమణి పాఠశాల ఉపాధ్యాయులు దిలీప్ కుమార్, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలి:

### కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు ఆగస్టు 6 (ప్రభాత సూర్యుడు)ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త అని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో



ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ గారి జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళు లర్పిస్తున్నామని తెలిపారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వారికి తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, సిహెచ్ మహేందర్, సంపత్ రావు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# విశాఖలో AAA సినిమాస్ సిరే.. అల్లు స్టూడియో నిర్మాణం ఎప్పుడు?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ఏషియన్ గ్రూప్ కలిసి టాలీవుడ్ ప్రేక్షకులకు అత్యున్నత థియేటర్ అనుభవాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ఏషియన్ గ్రూప్ కలిసి టాలీవుడ్ ప్రేక్షకులకు అత్యున్నత థియేటర్ అనుభవాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు.




హైదరాబాద్‌లోని అమీర్‌పేట ~~~ సినిమాస్ సాధించిన అద్భుత విజయం తర్వాత.. ఇదే కాంబినేషన్‌లో ఇప్పుడు విశాఖపట్నం వేదికగా సరికొత్త మల్టీప్లెక్స్ రూపుదిద్దుకుంది. వైజాగ్ అభివృద్ధి చెందుతున్న వినోద రంగాన్ని దృష్టిలో ఉంచుకుని... త్వరలోనే ప్రారంభం కానున్న ఇన్‌ఆర్బిట్ మాల్ ప్రాంగణంలో ఈ భారీ 8 స్క్రీన్స్ మల్టీప్లెక్స్‌ను సిద్ధం చేశారు. సినిమా ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ ~~~ సినిమాస్ వైజాగ్ మల్టీప్లెక్స్ ఆగస్టు 9న అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఈ ప్రారంభోత్సవ వేడుకకు అల్లు అర్జున్ స్వయంగా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. తన బిజినెస్ వెంచర్ ఆరంభం కోసం బన్నీ వైజాగ్ రాబోతుండటంతో మెగా అభిమానులు, స్థానిక ప్రజల్లో బోలెడంత ఉత్కంఠ నెలకొంది. ఇటీవల అల్లు అర్జున్ తాను నటించే సినిమాలతో పాటు... థియేటర్ ఎగ్జిబిషన్- స్టూడియోస్ బిజినెస్(హైదరాబాద్ లో భారీ స్టూడియో నిర్మించారు)పై కూడా ప్రత్యేకంగా దృష్టి సారిస్తుండటం విశేషం. ఈ మల్టీప్లెక్స్ సాంకేతిక పరిజ్ఞానం, ఆడియో-విజువల్ క్వాలిటీ విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తోంది. మొత్తం 8 స్క్రీన్లతో నిర్మిస్తున్న ఈ మల్టీప్లెక్స్‌లో 70 బై 30 అడుగుల భారీ ఎల్ఈడీ స్క్రీన్ ప్రత్యేకంగా నిలవనుంది. ఏకంగా 491 సీటింగ్ కెపాసిటీ.. అధునాతన డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌తో డిజైన్ చేసిన ఈ మెయిన్ స్క్రీన్ సెప్టెంబర్ నెల నుంచి ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. స్క్రీన్ల కెపాసిటీ విషయానికి వస్తే.. ప్రేక్షకులకు వేర్వేరు అనుభూతులను అందించేలా విభిన్న సీటింగ్ సైజులను అందుబాటులోకి తెచ్చారు. మిగిలిన స్క్రీన్లలో వరుసగా 436, 197, 130, 130, 76, 58 .... లగ్జరీ ఎక్స్‌పీరియన్స్ కోసం 34 సీట్ల సామర్థ్యం ఉన్న ప్రత్యేక స్క్రీన్లను రూపొందించారు. అత్యంత విలాసవంతమైన సీటింగ్, మైండ్ బ్లోయింగ్ ప్రొజెక్షన్ టెక్నాలజీ , వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో వైజాగ్ ప్రజలకు ఇది సరికొత్త సినిమా అనుభూతిని పంచనుంది. ప్రస్తుతం అల్లు అర్జున్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. అతడు నటిస్తున్న -రాకా- చిత్రీకరణ వేగంగా పూర్తవుతోంది. అలాగే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో AA23 అప్ డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటువంటి సమయంలో తమ అభిమాన నటుడి కొత్త వ్యాపార సామ్రాజ్యమైన AAA సినిమాస్ విశాఖలో విస్తరిస్తుడటం.. తదుపరి ప్రారంభోత్సవంలో అల్లు అర్జున్ ను నేరుగా చూసే అవకాశం వైజాగ్ వాసులకు లభించనుండటంతో ఇన్‌ఆర్బిట్ మాల్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొననుంది.

# బిగ్ బాస్-తెలుగు' కొత్త సీజన్‌లో ఎవరు ఆ మాజీ హీరో?

తెలుగు బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన -బిగ్ బాస్- రియాలిటీ షో 9 సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకుని, పదో సీజన్ రూపంలో సరికొత్త ల్యాండ్‌మార్క్ ను తాకేందుకు సిద్ధమవుతోంది. తెలుగు బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన -బిగ్ బాస్- రియాలిటీ షో 9 సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకుని, పదో సీజన్ రూపంలో సరికొత్త ల్యాండ్‌మార్క్ ను తాకేందుకు సిద్ధమవుతోంది. ప్రసార వ్యూహంలో భాగంగా ఈసారి ముందస్తుగా -అగ్నిపరీక్ష- పేరుతో సామాన్యుల ఎంపిక ప్రక్రియను ఆగస్టు 15 నుండి ప్రసారం చేస్తుండటం విశేషం. దాదాపు 15 రోజుల పాటు సాగే ఈ




ఆడిషన్ డ్రామా ద్వారా కంటెస్టెంట్లలోని అసలైన సామర్థ్యాన్ని పరిశీలించిన తర్వాతే ప్రధాన హౌస్‌లోకి పంపేలా నిర్మాతలు డిజైన్ చేశారు సోషల్ మీడియాలో ట్రోల్స్! శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భారతదేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 4న గ్రాండ్ గా జరగనుండగా, అదే వారంలో అంటే సెప్టెంబర్ 6న బిగ్ బాస్ తెలుగు కూడా గ్రాండ్ గా లాంచ్ కానుంది. ఆ మరుసటి రోజు నుంచి షో హీట్ మొదలవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ సీజన్ ప్రధాన ఆకర్షణగా ఒకనాటి టాలీవుడ్ హీరో (మాజీ హీరో) హౌస్‌లోకి అడుగుపెట్టబోతున్నాడనే ప్రచారం విస్తృతంగా సాగుతోంది. ఒకప్పుడు మంచి వెలుగు వెలిగి.. ప్రస్తుతం నటనకు దూరంగా ఉన్న ఆ నటుడు ఎవరా అనే ఉత్కంఠ వీక్షకుల్లో నెలకొంది. సీనియర్ సెలబ్రిటీల అనుభవం, సామాన్యుల ఉత్సాహం కలబోతగా ఈ సీజన్ కాస్టింగ్ ఉండబోతోందనే విశ్లేషిస్తున్నారు. హోస్ట్‌గా వ్యవహరిస్తున్న అక్కినేని నాగార్జున శైలి కూడా ఈసారి మరింత కఠినంగా మారనున్నట్లు తెలుస్తోంది. గత సీజన్లలో కంటెస్టెంట్లు అతిగా ప్రవర్తించినా లేదా హద్దులు దాటినా తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన ఇప్పటికే స్పష్టమైన హెచ్చరికలు పంపారు. ఇతరుల ప్రవర్తనను శాసించడం తన వ్యక్తిత్వానికి విరుద్ధమని... అందుకే ప్రారంభ సీజన్లలో కొంత అసౌకర్యానికి గురయ్యానని అంగీకరించిన నాగార్జున... ఈసారి మాత్రం హౌస్ రూల్స్ విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని హెచ్చరించారు. 15 వారాల పాటు సాగే ఈ సుదీర్ఘ ప్రయాణంలో టాస్కులు గతంలో కంటే మరింత సవాలుతో కూడుకుని ఉంటాయని సమాచారం. స్టార్ మా ఛానల్‌తో పాటు జియో హాట్‌స్టార్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్న ఈ షో డిజిటల్ వీక్షకులను సైతం ఆకట్టుకునేలా ప్రత్యేక లైవ్ ఫీచర్లతో రానుంది. రాత్రి 9:30 గంటల స్లాట్‌లో రోజువారీ ప్రసారాలు.. వారాంతాల్లో 9 గంటల స్పెషల్ ఎపిసోడ్లతో ప్రసార షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేశారు. సెలబ్రిటీల ఎంట్రీతో పాటు -అగ్నిపరీక్ష-ను దాటుకుని వచ్చే సామాన్యుల పోటీ తీవ్రత బిగ్ బాస్ 10వ సీజన్‌కు సరికొత్త కంటెంట్‌ను అందిస్తుందని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో హౌస్‌లోకి అడుగుపెట్టే ఆ మాజీ హీరో ఎవరనేది... ఈ 10వ మైలురాయి సీజన్ బుల్లితెర రేటింగ్స్‌లో ఎలాంటి రికార్డులను తిరగరాస్తుందో చూడాలంటే మరో నెల రోజులు వేచి చూడక తప్పదు.

# హీరోయిన్ కి రిపోర్టర్ అలాంటి ప్రశ్న..

## సోషల్ మీడియాలో ట్రోల్స్!

సెలబ్రిటీలు పబ్లిక్ కాబట్టి ఎప్పటికప్పుడు వారికి సంబంధించిన ప్రతి విషయాన్ని అభిమానులు, నెటిజన్లు, మీడియా గమనిస్తూ ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే సెలబ్రిటీలు పబ్లిక్ కాబట్టి ఎప్పటికప్పుడు వారికి సంబంధించిన ప్రతి విషయాన్ని అభిమానులు, నెటిజన్లు, మీడియా గమనిస్తూ ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకే సెలబ్రిటీలు పబ్లిక్ లోకి రావాలి అంటే చాలా జాగ్రత్త పడుతూ ఉంటారు. ముఖ్యంగా వేసుకునే డ్రెస్ మొదలుకొని ప్రవర్తించే తీరు వరకు ప్రతి విషయంలో కూడా జాగ్రత్త తప్పనిసరి. లేదంటే సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే ఒక్కొక్కసారి సెలబ్రిటీలు అనుకోకుండా చేసే పనులకి కూడా ఇబ్బందులు ఎదుర్కొనే సందర్భాలు ఎక్కువగానే ఉంటున్నాయి. ఈ క్రమంలోనే ఒక హీరోయిన్ ఇటీవల ఒక ఈవెంట్ కి కాషాయ రంగు దుస్తుల్లో కనిపించి అందరిని ఆకట్టుకుంది. కానీ ఒక రిపోర్టర్ అడిగిన ప్రశ్న ఆమెను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసింది. అంతేకాదు సదరు రిపోర్టర్ పై సోషల్ మీడియాలో ట్రోల్స్ వెల్లువెత్తుతున్నాయి.కాషాయ రంగు దుస్తుల్లో హీరోయిన్.. అసలు విషయంలోకి వెళ్తే... మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ ను రిపోర్టర్ అడిగిన ప్రశ్న సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.



ఇటీవల ఆమె ఒక ఈవెంట్ కి కాషాయ రంగు ధరించి హాజరయ్యింది. అయితే అదే ఈవెంట్ కి వచ్చిన ఒక రిపోర్టర్.. కాషాయ రంగు డ్రెస్ ఎందుకు వేసుకున్నారు ? ప్రత్యేకంగా ఏదైనా కారణం ఉందా? అంటూ రిపోర్టర్ ప్రశ్నించారు. దానికి ప్రియా కాస్త ఇబ్బందిగా ఫీల్ అయ్యారు. రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.. సదరు రిపోర్టర్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేస్తున్నారు.రిపోర్టర్ పై నెటిజన్స్ ట్రోల్స్.. సదరు రిపోర్టర్ అడిగిన ప్రశ్న చాలా వింతగా ఉంది అంటూ రిపోర్టర్ పై మండిపడుతున్నారు. కేరళలో కాషాయం ధరిస్తే కారణం చెప్పాలా? కనీసం నచ్చిన రంగు డ్రెస్ వేసుకునే స్వేచ్ఛ కూడా లేదా ?అని కొంతమంది నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. మరికొంతమంది ఈ మధ్యకాలంలో కలర్స్ కి కూడా ప్రత్యేక సందర్భాలు ఉన్నాయి కదా అందుకే ఆయన క్యాజువల్ గా అడిగి ఉండవచ్చు అంటూ పలువురు సమర్థిస్తున్నారు. ఏది ఏమైనా రిపోర్టర్ అడిగిన ప్రశ్న కారణంగా ప్రియా ప్రకాష్ వారియర్ మళ్ళీ వార్తల్లో నిలిచారు. ఒక్క కన్నుగీటుతో దేశవ్యాప్తంగా గుర్తింపు సొంతం చేసుకున్న ప్రియా ప్రకాష్ వారియర్ భాషతో సంబంధం లేకుండా పలు భాషా చిత్రాలలో అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది.

# మొదటిసారి వరుణ్ తేజ్, నాగబాబు.. ఈ స్పోర్ట్స్ డ్రామా కోసం!



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం కొరియన్ కనకరాజు థియేటర్స్ లో విడుదలకి సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం తర్వాత తన నుంచి రానున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ నే 'బరి'. వరుణ్ తేజ్ సొంత చెల్లెలు నిహారిక కొణిదెల నిర్మాణం వహిస్తున్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో వరుణ్ తేజ్ ఒక వాలీబాల్ ప్లేయర్ గా కనిపించనున్న సంగతి తెలిసిందే.కానీ ఈ సినిమా షూట్ లో తనకి గాయం అయ్యి గ్యాప్ ఇవ్వడం జరిగింది. అయితే ఈ చిత్రం విషయంలో ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తుంది. వరుణ్ తేజ్ ఇప్పుడు వరకు చేసిన సినిమాల్లో ఎప్పుడు తన తండ్రి నాగబాబుతో స్క్రీన్ షేర్ చేసుకోవడం కానీ తండ్రీకొడుకులుగా కనిపించింది లేదు.కానీ మొదటిసారి ఈ సినిమాలో ఇద్దరూ తండ్రీకొడుకులుగా బరి చిత్రంలో కనిపించనున్నట్టుగా తెలిసింది. దీనితో డెఫినెట్ గా ఎమోషనల్ వెయిట్ సినిమాలో పెరుగుతుంది అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి కమిటీ కుర్రోళ్ళు దర్శకుడు యదు వంశీ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# ప్యారడైజ్ టీజర్.. జడల్ జమానా పైనే అందరి కళ్ళు!



నాచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ సినిమానే ది ప్యారడైజ్. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రాన్ని దర్శకుడు శ్రీకాంత్ ఓదెలా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా ఈ పాటికే విడుదల కావాల్సి ఉంది కానీ ఆలస్యం అయ్యింది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా నుంచి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న టీజర్ కట్ కి మేకర్స్ నేడు సమయం లాక్ చేశారు.ఈ సాయంత్రం విడుదల కానున్న టీజర్ పైనే ఇప్పుడు అందరి కళ్ళు పడ్డాయి. కేవలం టీజర్ ఎలా ఉంటుంది అనే కాకుండా కొత్త రిలీజ్ డేట్ కూడా దీనితోనే వస్తుందా లేదా అనేది కూడా ఆసక్తిగా మారింది. సో ఇలా ప్యారడైజ్ టీజర్ కోసం అంతా ఓ రేంజ్ లో ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమాకు అనిరుద్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే ఎస్ ఎల్ వి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# ఫ్లాపుల వెనుక అసలు నిజాలు చెప్పేసిన మెగా హీరో

కొరియన్ కనకరాజు సినిమా రిలీజ్ సందర్భంగా హీరో వరుణ్ తేజ్ గ్యాప్ లేకుండా వరుసగా ప్రమోషన్ లో పాల్గొంటున్నాడు. కొరియన్ కనకరాజు సినిమా రిలీజ్ సందర్భంగా హీరో వరుణ్ తేజ్ గ్యాప్ లేకుండా వరుసగా ప్రమోషన్ లో పాల్గొంటున్నాడు. అయితే రీసెంట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గత చిత్రాలైన మట్కా, ఆపరేషన్ వాలెంటైన్, గాండీవధారి అర్జున సినిమాల బాక్సాఫీస్ ఫలితాలపై ఎలాంటి దాపరికం లేకుండా చాలా ఓపెన్ గా మాట్లాడారు. వరుస పరాజయాల తర్వాత ప్రేక్షకుల పల్స్ ను అర్థం చేసుకునే క్రమంలో వరుణ్ ఆలోచించిన విధానం రియాలిటీకి దగ్గరగానే ఉందనిపిస్తోంది. ముఖ్యంగా భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన 'మట్కా' సినిమా విషయంలో మొదటి నుంచే జనాలు పెద్దగా ఆసక్తి చూపించలేదని, ప్రిఫరెన్స్ ఇవ్వలేదని ఒప్పుకున్నారు. ఆ సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించేలా లేకపోయిందని అన్నారు. ట్రైలర్ రిలీజ్ అయినప్పుడే జనాలు తన నుంచి ఇలాంటి సీరియస్ సినిమాలు ఆశించడం లేదనే విష



యం వాళ్ళ జెన్యూన్ రియాక్షన్స్ చూశాక స్పష్టంగా అర్థమైందని వివరించారు. రొటీన్ కు భిన్నంగా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశంతో చేసిన 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' లాంటి సినిమాలు కేవలం ఒక సెక్షన్ ఆఫ్ ఆడియన్స్ కు మాత్రమే పరిమితం అయ్యాయని వరుణ్ తేజ్ తెలిపారు. లార్జ్ స్కేల్ లో ఆలోచిస్తే ఒక సినిమా అనేది చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేసేలా ఉండాలని తన మనసులోని మాటను బయటపెట్టారు ఆపరేషన్ వాలెంటైన్' లాంటి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బ్యాక్ డ్రాప్ కథ కూడా ప్రేక్షకులకు కనెక్ట్ కాలేదంటే ఆయా సినిమాల్లో కచ్చితంగా తమ తప్పులు ఉన్నాయని నిజాయితీగా అంగీకరించారు. గతంలో తాను కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ సినిమాలు చేసినప్పుడే ఎక్కువ సక్సెస్ అయ్యానని, ఆడియన్స్ కు ఎప్పుడూ వినోదం కావాలనే బేసిక్ పాయింట్ ను తాను మిస్ అయ్యానని స్పష్టం చేశారు. మారుతున్న ట్రెండ్స్ తో పాటు జనాలకు ఎలాంటి కంటెంట్ కావాలో ఎప్పటికప్పుడు అర్థం చేసుకుని, దానికి తగ్గట్టుగా సినిమాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని వరుణ్ తేజ్ తెలిపారు. సీరియస్ అండ్ యాక్షన్ కథల వల్ల వచ్చిన ఫెయిల్యూర్స్ తో సరైన పాఠాలు నేర్చుకుని, మళ్లీ ఎంటర్టైన్మెంట్ పంచే కథల వైపు తన అడు గులు వేస్తున్నట్లు వరుణ్ మాటలను బట్టి అర్థమవుతుంది. గత తప్పులను సరిదిద్దుకుంటూ ఒక కంప్లీట్ ఎంటర్టైనర్ గా వస్తున్న కొత్త చిత్రమే 'కొరియన్ కనకరాజు' అని వరుణ్ క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమా అన్ని వయసుల వారికి, అన్ని వర్గాల ప్రేక్షకులకు వంద శాతం నచ్చేలా ఉంటుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా ఎంజాయ్ చేసేలా ఈ ప్రాజెక్ట్ ను డిజైన్ చేసినట్లు, అందరినీ నవ్వించడమే ఈ సినిమా మెయిన్ టార్గెట్ అని వరుణ్ తేజ్ చెప్పుకొచ్చారు.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555